# నెత్తురు వర్షించిన నీలిమేఘం

## భగీరథ



చిక్కని చీకటి అంతటా ఆవరించి వుంది. అప్పుడప్పుడు నక్కల ఊళలు తీతువు పిట్టల అరుపులు తప్ప, ఆ ప్రదేశాన్ని నిశ్శబ్దం రాజ్యమేలుతుంది.

ఊరికి దూరంగా పొలాల మధ్య రెండు తరాల క్రితం కట్టిన బంగళా. శిథిలమైపోతున్న జమీందారి వ్యవస్థకు ప్రతిరూపంలా వుంది. నల్లటి జరీ చీరెపై తెల్లని చుక్కల్లా, లైట్లు సన్నగా వెలుగుతున్నాయి. కాంతిహీనంగా వున్న గోడలు, కళావిహీనంగా వున్న ఫర్నిచరు, చిరుగులుపట్టి వెలిసిపోయిన డోర్‌కర్టెన్లు, అద్దాలు పగిలిపోయి రంగులు వెలిసిపోయిన కిటికీలు, గత వైభవాన్ని చాటడానికి ప్రయత్నిస్తున్నాయి.

ప్రధాన ద్వారం మూసివుంది. సాదా దుస్తుల్లో వున్న ఓ వృద్ధుడు ద్వారం ప్రక్కనే వున్న ఓ స్టూల్‌పై కూర్చొని కునికిపాట్లు పడుతున్నాడు.

బంగళా లోపల ఎక్కడా అలికిడి లేదు. హాలు నుంచి పైకి మెట్లు వున్నాయి. వత్తి చిన్నది చేసిన లాంతరు వెలుగుతూ వుంది.

బంగళాపైన నాలుగు ఆకారాలు చీకటిలో తెల్లగా కన్పిస్తున్నాయి. మధ్యలో ఇనుప కడ్డీలతో ఒక పందిరి వుంది. కుండీలలోని సన్నజాజి తీగలు పందిరికి అంటుకొని ఉన్నాయి. ఆ పందిరి ఇనుప కడ్డీకి ఒక యువకుణ్ణి పెడరెక్కలు విరిచి కట్టివేశారు. అతని కళ్ళు అమాయకంగా కన్పిస్తున్నాయి. అతని ముఖం దీనంగా కన్పిస్తుంది. ఆ యువకునికి ముప్పయ్ సంవత్సరాలు వుంటాయి. అతనిపేరు రాహుల్.

అతని ఎదురుగా ఇరవై ఏళ్ళ సుకుమారి నుంచొని వుంది. ఆమె చూపులో జీవం లేదు. ఆ యువతి అతన్నే చూస్తుంది.

గాలివానలో చిక్కుకొని దారి తెలియని రీతిలో భీతి చెందే పావురంలా, పెనుగాలికి రెపరెపలాడే శ్వేత తమలపాకులా, మనస్సులోని భయం కళ్ళలో కన్పిస్తుండగా అచేతనంగా నుంచొని వుంది. ఆమె పేరు నీలిమాదేవి.

ఈ ఇద్దరికీ అభిముఖంగా రాజబహద్దూర్ రాజేంద్రనాథ్, ఆయన ధర్మపత్ని రాణీ ఇందుమతి కూర్చొని వున్నారు.

రాజేంద్రనాథ్ కళ్ళల్లో నిప్పులు కురుస్తున్నాయి. రాణీ ఇందుమతి చూపులో అసహ్యం తొంగి చూస్తుంది.

ఆకాశంలో నక్షత్రాలు భయం భయంగా చూస్తున్నాయి. గాలి నిశ్శబ్దంగా అవలోకిస్తున్నది. ఆ, శ్మశాన నిశ్శబ్దంలో దూరంగా వున్న మర్రి చెట్టుపై గుడ్లగూబలు ఒక్కసారిగా అరవసాగాయి. ప్రక్కనే వున్న జమ్మిచెట్టుమీద వున్న తీతువు 'గూగుగూ' అంటూ రాగం తీయసాగింది.

నీలిమాదేవి కళ్ళలో నీళ్ళు కదులుతున్నాయి. నల్లని చీకటిలో తెల్లని వస్త్రాలలో అందమైన ఆమె ముఖం కాంతిహీనంగా వుంది.

రాహుల్ మనస్సు కూడా బయట ఆవరించిన చీకటిలా వుంది. అతని ఆలోచనలో గతం కళ్ళముందు కదలసాగింది.

* * *

''నీలూ''

ఆ పిలుపు విని ఆగిపోయింది నీలిమ.

''ఒక్కమాట''

ఘల్లుఘల్లుమనే కాలి గజ్జెల వంక చూడసాగాడు. అతని ఎదురుగా వచ్చి చప్పుడు ఆగిపోయింది. తలెత్తి పైకి చూశాడు.

తలంటి పోసుకున్న కురులు ముఖంపై పారాడుతున్నాయి. కళ్ళకు కాటుక, నుదిటిమీద ఎర్రటి బొట్టు, ఎర్రటి పెదవులు, నునుపు తేలిన బుగ్గలు, మబ్బురంగు లంగా మీద ఎరుపు, ఆకుపచ్చ బోర్డరు, తెల్లని జాకెట్, మెడలో పచ్చలు పొదిగిన హారం. చెవులకు రవ్వల దుద్దులు. నడుంకి వడ్డాణం. చేతులకు నిండుగా బంగారు గాజులు, పాదాలకు మంజీరాలు. సౌందర్యముతోనే ముందు ప్రత్యక్షమైనట్టు విభ్రాంతిగా చూస్తుండిపోయాడు.

చేతి గాజులు గలగలలాడించింది నీలిమ.

రాహుల్ తేరుకున్నాడు. ఒక్కసారి తనవైపు చూసుకున్నాడు. అతి మామూలు పైజామా, లాల్చీ, నిర్లక్ష్యంగా వున్న వెంట్రుకలు, తేజస్సుతో వెలిగే కనులు.

నీలిమకి తనకి ఎంత తేడా. మౌనంగా తదేకంగా తనవే చూస్తున్న రాహుల్ దృష్టి తన వైపు నుంచి మళ్ళించా లని నీలిమ పాద మంజీరాలను కదిపింది.

రాహుల్ ఆమెకి మరి కాస్త దగ్గరగా వచ్చి నుంచున్నాడు.

''నీలిమా''

ఆ పిలుపు ఎప్పటిలా లేదు. ఏదో కొత్తగా, మత్తుగా, గమ్మత్తుగా, తీయగా వుంది.

ఉలిక్కిపడింది నీలిమ.

''బహుశ ఇదే మన చివరి కలయిక అనుకుంటాను. రేపటి నుంచి నిన్ను చూసే అవకాశమే లేదు. ఈ రెండు సంవత్సరాలు నాకు రెండు రోజుల్లా, కాదు రెండు ఘడియల్లా అన్పిస్తున్నాయి.''

ఇంకా ఏమి చెప్తాడో అన్నట్టు అతన్నే చూస్తున్నది నీలిమ.

''నాకు తెలిసిన విషయాల గురించి చెప్పాను. ప్రపంచం గురించి, సాహిత్యం గురించి నీకు చెప్పవద్దని మీ వాళ్ళు హెచ్చరించినా నేను చెప్పాను. కారణం జమీందారీ వంశంలోని స్త్రీలకు ప్రపంచం అంటే ఏమిటో తెలియకూడదని వాళ్ళ ఉద్దేశ్యం. కానీ, నేను నీకు అన్నీ నేర్పాను. ఒక గురువుగా నాకు ఎంతో తృప్తిగా వుంది'' చెప్పాడు.

నీలిమ రెండు చేతులు జోడించింది.

''నాలో చాలా కాలంగా ఒకేఒక్క కోరిక మిగిలిపోయింది. బహుశ అది తీరదని నాకు తెలుసు. కానీ, ఆ కోరిక నీతోనే సమాధి కావలసిందేనా? అనే దిగులు పట్టుకుంది. నీలిమా, నా మీద నీకెలాంటి అభిప్రాయం వుంది?''

అనుకోని ఈ ప్రశ్నకు ఆమె నుంచి వెంటనే సమాధానం రాలేదు.

''నీకు చెప్పాలని ఇష్టం లేకపోతే వద్దు''

''మీరంటే, మీరంటే నాకు ఎంతో గౌరవం''

**మెరుపు వెలుగులో నీలిమ పెదవులు రాహుల్ పెదవులతో కలిసిపోవడాన్ని చూసిన ఇందుమతి ఒక్క ఉదుటున వెళ్ళి నీలిమ చెంప పగిలిపోయేలా కొట్టి, ఇవతలకు ఈడ్చింది. అప్పుడే చేతిలో పిస్టల్‌తో పైకి వచ్చాడు రాజేంద్రనాథ్.**

"అంతేనా?"

"మిమ్మల్ని చూడకపోవడం నా దురదృష్టమనుకుంటాను" చెప్పింది.

"నేనంటే, నేనంటే నీకు ఇష్టం లేదా?"

"ఎందుకు లేదు?"

"మరి, నేను ఏదైనా అడిగితే, అదే గురుదక్షిణ ఇస్తావా?"





"తప్పకుండా, గురువు అడిగితే కాదంటానా?"

"బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి రా నీలిమా?"

"మీరు గురువు. మీ ద్వారా నేను ప్రపంచం గురించి తెలుసుకున్నాను. లోకం పోకడ నేర్చుకున్నాను. చరిత్రలోని నిజాలను, ఇజాల గురించి ఎన్నింటినో తెలిపారు. అలాంటి మీరు అడిగితే కాదనడమా? అది నా శక్తికి మించినదైనా సరే చేస్తాను. ఆజ్ఞాపించండి"

"కలకాలం నా మనస్సులో ముద్రితమై నిలిచిపోయేలా ఒక్క..."

"ఎందుకా సందేహం?"

"నీ గులాబి రంగు పెదవుల్ని ఒకే ఒక్కసారి నా పెదవులతో ముద్దు పెట్టుకోని నీలూ" మాటలు పూర్తికాగానే అతని గుండె స్పీడుగా కొట్టుకోసాగింది.

నీలిమ విభ్రాంతిగా చూడసాగింది. ఆమెకది నమ్మశక్యంగా లేదు. చలనరహితంగా వుండిపోయింది.

"నీలిమా?"

"కళ్లెత్తి రాహుల్ వైపు చూసింది. ఆ చూపును తట్టుకోలేకపోయాడు.

"నీకు ఇష్టం లేకపోతే వద్దు" నెమ్మదిగా చెప్పాడు.

నీలిమ స్థిర నిశ్చయంలా అతని పెదవులకు దగ్గరగా తన పెదవులనుంచింది.

ఒక్క క్షణం మెరుపుమెరిసి మాయమయినట్టు అన్పించింది.

రాహుల్ తేరుకునే లోపలే నీలిమ అక్కడ నుంచి నిష్క్రమించింది.

*   *   *

అప్పటి వరకు ప్రశాంతంగా వున్న వాతావరణం ఒక్కసారి మారిపోయింది. నల్లటి మబ్బులు దట్టంగా కమ్ముకోసాగాయి.

ఉరుములు మెరుపులు ఒకటితో మరోటి పోటీ పడుతున్నాయి.

రాజేంద్రనాథ్ అసహనంగా అటు ఇటూ తిరుగుతున్నాడు.

ఇందుమతి మౌనంగా నీలిమనే చూస్తున్నది.

గాలి ఉధృతమైంది.

రాహుల్ తలవొంచుకుని ఏదో ఆలోచిస్తున్నాడు.

నీలిమ కురులు గాలికి ఎగురుతూ ముఖమంతా కప్పేస్తున్నాయి. అయినా ఆమె వాటిని పట్టించుకొనే స్థితిలో లేదు. వర్షించే మేఘంలా వుంది ఆమె మనసు.

నుంచున్న చోటు నుంచి కదిలి బంగళా చివరికి వెళ్ళి ఆకాశం వంక చూస్తూ నుంచున్నది. మేఘాలు ఒకదానితో మరోటి పోటీ పడుతున్నట్లు వేగంగా కదిలిపోతున్నాయి. దూరంగా వున్న తోటలో పక్షులు కలవరంతో అరుస్తున్నాయి.

రాజేంద్రనాథ్ ఒక నిశ్చయానికొచ్చినవాడిలా క్రిందికి వెళ్ళిపోయాడు.

నీలిమ రాహుల్‌ని సమీపిస్తున్నది. అది గ్రహించిన రాణీ ఇందుమతి "ఆగు" అంటూ ఆజ్ఞాపించింది. అయినా నీలిమ ఆగలేదు. ఇందుమతి కుర్చీలోంచి లేచి నీలిమ రెక్క పట్టుకుని ఆపటానికి ప్రయత్నించింది.

ఇందుమతి చేతిని విదిలించుకొని నీలిమ రాహుల్‌ని సమీపించింది.

మెరుపు వెలుగులో నీలిమ పెదవులు రాహుల్ పెదవులతో కలిసిపోవడాన్ని చూసిన ఇందుమతి ఒక్క ఉదుటున వెళ్ళి నీలిమ చెంప పగిలిపోయేలా కొట్టి, ఇవతలకు ఈడ్చింది.

అప్పుడే చేతిలో పిస్టల్‌తో పైకి వచ్చాడు రాజేంద్రనాథ్.

*   *   *

అగరొత్తుల సువాసన గదంతా వ్యాపించింది. మల్లెల గుబాళింపు మత్తుగా వుంది. గదిలో ఒక కొవ్వొత్తి మాత్రం వెలుగుతూ వుంది. నీలిరంగు పరదాలు గాలికి చిన్నగా కదులుతున్నాయి.

నగిషీలు చెక్కిన పట్టె మంచం అలంకరణతో కొత్తగా కన్పిస్తున్నది. ఆ మంచంపై ఇరవై సంవత్సరాల ముగ్ధమనోహరంగా నీలిమ కూర్చొని వుంది.

జరీ అంచు తెల్లని చీరె, అదే రంగు బ్లౌజు, మెడలో ముత్యాల హారం, కాసులపేరు, నడుంకి వడ్డాణం, రెండు చేతులకు బంగారు గాజులు, చెవులకు శంఖాకారపు జూకాలు, సింధూరం, కాటుక పెట్టుకొన్న కళ్ళు, తీర్చిదిద్దిన కనుబొమలు, గులాబి రంగు పెదవులు.

తలంటుపోసుకున్న కురులు, తీయని తలపులతో నిరీక్షిస్తుంది.

క్షణాలు, నిమిషాలు, గంటలు గడిచిపోతున్నాయి. నిద్ర కళ్ళమీద కొస్తున్నది.

నీలిమ ఆవలించింది. కళ్ళు నులుముకొంది. కాళ్ళ పారాణి ఎప్పుడో ఆరిపోయింది. తలపులు చెదిరిపోయాయి. తలుపులు తెరచుకోలేదు.

ఊహకి వాస్తవానికి ఎక్కడా పొత్తు కుదరలేదు.

నడుం నొప్పి పెడుతుంది. నిద్ర రమ్మని ఆహ్వానిస్తున్నది. మెల్లగా నడుం వాల్చింది.

నీలిమ — కొత్త పెళ్ళికూతురు. కన్నె తలపుల్ని పండించుకోవాలని ఆశగా, ఆరాటంగా గదిలోకి ప్రవేశించింది.

ఎంతకీ రాడేం?

ఎంతసేపు ఇలా?

తొలి రాత్రి జాగారం వృధాయేనా?

ఎవ్వరూ ఆయన గురించి పట్టించుకోరేమిటి?

ఎక్కడికి వెళ్ళినట్టు?

నీలిమ మనసు మౌనంగా రోదించింది. కళ్ళు తుడుచుకుంది. ఆ కలతతోనే నిద్రలోకి ఒరిగిపోతోంది.

అదే క్షణంలో—

బయట కలకలం విన్పించింది. ఉలిక్కిపడి లేచింది నీలిమ.

ఏడుపులు, పెడబొబ్బలు.

ఏదో కీడును శంకించింది. గుండె వేగంగా కొట్టుకోసాగింది. లేచింది. నడక తడబడుతూ వుంది.



## బహుమానం

"మా [illegible] పోయింది. దొరికితే పదివేల రూపాయల బహుమానం!" అంటూ పేపర్లో ప్రకటన ఇచ్చాడు సదానందం.

"అంత బహుమతి ఓ కుక్కకు ఎక్కువ కదూ—" అడిగాడు స్నేహితుడు సదానందాన్ని.

"అది దొరికితే కదా! నా భార్య కళ్ళనీళ్లు తుడవడానికే ఈ ప్రకటన. దాన్ని మునిసిపాలిటీవాళ్ళు పట్టుకుపోవడం కళ్లారా చూశా." అసలు విషయం చెప్పాడు సదానందం.

జోకర్ (హైదరాబాద్)

తలుపు తీసి హాల్లోకి వెళ్ళింది నీలిమ.

పెళ్ళికి వచ్చిన వారంతా హడావుడిగా అటు ఇటు తిరుగుతున్నారు. రాణీ ఇందుమతి పెద్దగా ఏడుస్తూ కన్పించింది.

నీలిమ తండ్రి కళ్ళలో నీళ్ళు. తల్లి నీలిమను కౌగిలించుకొని పెద్దగా ఏడ్చింది.

నీలిమకు ఏం జరిగిందో అర్థం కాలేదు.

అంతలో నలుగురు మగవాళ్ళు భూపేంద్రనాథ్‌ని మోసుకొచ్చి హాలులో నేలపై పరుండబెట్టారు.

అప్పుడర్థమైంది నీలిమకు. తన పసుపు కుంకుమ చెరిగిపోయిందని కాళ్ళ పారాణి ఆరకుండానే నూరేళ్ళ బ్రతుక్కు మంగళహారతి పాడిందని.

ఆమెకు కన్నీళ్ళు రాలేదు.

రాజేంద్రనాథ్ దూరంగా కుర్చీలో కూర్చొని ఉన్నాడు. ఆయన్ని కదిలించే సాహసం ఎవ్వరూ చెయ్యలేదు.

"ఎలా చనిపోయారు?" అని ఎవరో అడుగుతున్నారు. ఆ మాటలు వింది నీలిమ.

"వేటాడటానికని అడవిలోకి వెళ్ళారట. మొదటి రాత్రి అని చెప్తున్నా విన్పించుకోలేదట. వేటాడటం అంటే భూపేంద్రనాథ్‌కి ఎంతో సరదా అట. త్వరగా వచ్చేస్తానని వెళ్ళిన మనిషి, త్వరగా వెళ్ళిపోయాడు."

నీలిమ బ్రతుకు భుగ్గిపాలైంది. ఆమె జీవితం నిస్సారంగా, వ్యర్థంగా గడిచిపోవాల్సిందే.

కోడలు కాలుపెట్టింది. కొడుకు కాటికి వెళ్తున్నాడు. అంతా దైవనిర్ణయం.

అన్ని మాటలు వింటుంది నీలిమ. ముందు జీవితాన్ని తలుచుకుంటే ఆమెకి ముచ్చెమటలు పోశాయి. అంతే ఒక్కసారిగా శరీరమంతా ఎంతో బరువుగా అన్పించింది. కుప్పలా కూలిపోయింది.

*   *   *

"ఈ తుపాకిలో రెండు గుళ్ళున్నాయి. నీకోసం ఇంతదూరం తెగించి వచ్చాడే అతని కోసం ఒకటి. నీమీద

త్వరలో
శ్రీరంగం
అద్భుత సృష్టి
పాపా పాపా
చావెప్పుడమ్మా



## బేరం

"రెండురెళ్ళు ఎంత రామూ!" అడిగాడు తండ్రి నాలుగేళ్ళ రామూని.

"ఆరు!"

"అదేమిట్రా నాలుగే కదా! ఆరంటావ్?"

"నాకు నాలుగని తెల్సునాన్నా! నువ్వెలాగో బేరం చేస్తావు కదా! అపుడు తగ్గిద్దామని ముందు కాస్త ఎక్కువ చెప్పాను!" అన్నాడు రామూ.

—జోకర్ (హైదరాబాద్)

అంత ప్రేమను పెంచుకున్న అతనికి పెదవుల్ని అందించావే అందుకు శిక్షగా నీకు మరోటి— ఈ రెండు గుళ్లతో మా వంశానికి అంటుకున్న కళంకం తొలిగిపోతుంది" గంభీరంగా వుంది రాజేంద్రనాథ్ గొంతు. తన చేతిలోని తుపాకిని ఆమె కందించాడు.

"కన్న కొడుకు చనిపోయిన రోజు కూడా మేమింత బాధ పడలేదు. తరతరాలుగా వస్తున్న వంశ ప్రతిష్ఠ, గౌరవాన్నీ నువ్వు మట్టిలో కలిపేశావు. ఒక భ్రష్టుడు, ఒక నికృష్టుడు, ఒక అధముడు— నా కోడలి పెదాలను ముద్దుపెట్టుకోవడమా? ఎంత ఘోరమైన చర్య? భూస్వామ్య వ్యవస్థ మొత్తాన్నే కలుషితం చేసిన పాతకివి. నీకు ఇదే సరైన శిక్ష" కసితీరా అన్నది ఇందుమతి.

రాహుల్ నిశ్చలంగా వున్నాడు. నీలిమ చేతుల్లో చచ్చిపోతున్నాడు. అదే అతనికి సంతోషం.

నీలిమ మాత్రం ఈ మాటలను పట్టించుకోవడంలేదు. రాజేంద్రనాథ్, ఇందుమతి తనని ఎంత అసహ్యంగా చూసేవారో ఆమెకి గుర్తురావడం లేదు.

భూపేంద్రనాథ్ వేటాడటానికి వెళ్లి చనిపోయాడని అల్లిన కట్టుకథ గుర్తుకొచ్చింది.

పెళ్లయి, అందమైన భార్య ఇంట్లో మొదటి రాత్రి నిరీక్షిస్తుంటే ప్రియురాలి కోసం వెళ్లి అక్కడ ఆమె తండ్రి చేతుల్లో హతమైన భూపేంద్రనాథ్ అంటే ఆమెకి ఎంతో నీచమైన భావం వుంది.

భార్య వుండగా మరో స్త్రీ సౌఖ్యం కోసం ఆరాటపడే కొడుకువల్ల పోని వంశ పరువు కన్నెచెర వదలని కోడలు, తనకు నచ్చిన వ్యక్తి ముద్దు పెట్టుకుంటే పోయిందా?

ఇదే భూస్వామ్య వ్యవస్థలో న్యాయం? ఇదే న్యాయం కొనసాగాలి. దీన్ని అతిక్రమిస్తే మృత్యువువాత పడక తప్పదు.

నీలిమ ఆలోచిస్తుంది.

అప్పటివరకు భయంకరంగా గర్జించిన మేఘాలు వల్లగా వర్షించసాగాయి. రాజేంద్రనాథ్ మనసు కరగలేదు.

"ఊ కానివ్వు— నీకు చేతకాకపోతే చేతులు రాకపోతే నేనే ఆ పని చెయ్యాల్సి వస్తుంది.

నీలిమ రాజేంద్రనాథ్ వైపు చూసింది. అతనిలో క్రూరుడు కన్పించాడు. ఇందుమతి దెయ్యంలా అన్పించింది. రాహుల్ బలిపశువులా కన్పిస్తున్నాడు.

చల్లటి వర్షం శరీరాన్ని చల్లబరచకపోగా వేడెక్కిస్తున్నది.

ఒక నిశ్చయానికొచ్చిన దానిలా తుపాకి రెండు చేతుల్లోకి తీసుకుంది.

రాహుల్ వైపు గురిపెట్టింది. ఒక్క క్షణం ఒళ్లు జలదరించింది. తప్పదు తను నిర్ణయానికి కట్టుబడాలి.

రెండే గుళ్లు. రెండు శరీరాలు నేలకి ఒరగాలి. అప్పుడు ఈ వంశ ప్రతిష్ఠ మరింత పెరుగుతుంది.

తుపాకి పేలింది.

భీకరమైన ఒక కేక వర్షంలో కలిసిపోయింది.

భయంతో ఒక ఆర్తనాదం రాలిపోయింది.

తుపాకిని దూరంగా పారేసింది నీలిమ.

రాహుల్ కట్లు విప్పింది. ఆ వర్షంలో ఆ చలిలో ప్రపంచాన్ని మర్చిపోయి గాఢంగా కౌగిలించుకున్నారు.

నీలిమ పెదవులు రాహుల్ పెదవుల మధ్య హాయిగా, ఆనందంగా నలుగుతున్నాయి.

ఎక్కడో పిడుగు పడింది. ఉలిక్కిపడి విడిపోయారు. ఒకరి వైపు మరొకరు చూసుకున్నారు.

రాహుల్ చేయి పట్టుకొని ముందుకు సాగింది నీలిమ.

రాజేంద్రనాథ్, ఇందుమతి శరీరాలనుంచి కారే రక్తం వర్షంతో కలిసి బంగళా అంతా ఎర్రగా కన్పిస్తుంది.

రాహుల్ నీలిమ చేతిని చిన్నగా నొక్కాడు. *


నిరుద్యోగులకు
వ్యాపారస్తులకు అపూర్వ అవకాశం
ప్రైవేటు వ్యాపార సంస్థల (మిల్లులు, షాపులు) కు
ఎకౌంట్స్ వ్రాయుట నేర్పు ఏకైక సంస్థ.
ఎకౌంట్స్
ట్రైనింగ్ సెంటర్
4-28, పేర్లసావిడి వీధి, పిడుగురాళ్ళ-522413
(గుంటూరు జిల్లా) ఫోన్: 207; 98 & 44
శిక్షణాకాలం 3 నెలలు. హాస్టలువసతి కలదు.
అప్లికేషన్, ప్రాస్పెక్టస్ కోసం రు. 10/-లు M.O. చేయండి.
డైరెక్టర్: R. వెంకటేశ్వరరావు
BABU ADS




నూతన యవ్వనం పొందండి!
జీవితములో పోగొట్టుకున్న యవ్వనము, నరముల బలమును తిరిగి పొందుటకు ఇతర చికిత్సల వలన ప్రయోజనము పొందక విసుగు చెందినవారు సంపూర్ణ సుఖము పొందుచున్నారు!
భారత ఆయుర్వేద వైద్యములో నిపుణత పొందిన
కవిరాజ్
డా॥ డి. హనుమంతరావు
(GOVT REGD)
సలహా ఫీజు 10॥ రూ. * మందుల ఛార్జీలు ప్రత్యేకం.
సంప్రదించు వేళలు:
ఉదయం 8 నుండి 12 వరకు పగలు 3 నుండి 7 వరకు.
ఆదివారం: ఉదయం 8 నుండి 12 వరకు.
శాస్త్రీయమైన ఆయుర్వేద పద్ధతులతో చికిత్స చేయబడును